పోలీస్ ప్రజావాణికి ఎనిమిది

ఫిర్యాదుదారుడితో మాట్లాడుతున్న ఎస్పీ రఘునాథ్

నాగర్‌క ర్నూల్, జనవరి 27 : జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వ హించిన ప్రజావాణిలో జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ స మస్యలపై ఫిర్యాదులను అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఫిర్యాదు దారులతో నేరుగా మా ట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పరిష్కారానికై సంబం ధిత అధికారులకు సూచిస్తూ త్వరగా ప రిష్కరించాలని ఆదేశించారు. న్యాయం చేయాలంటూ 2, భూమి పంచాయ తీ సంబంధించి 5 ఫిర్యాదులు అందాయి.

మాజీ మున్సిపల్ చైర్మన్‌కు సన్మానం

ఎడ్మ సత్యంను సన్మానిస్తున్న హనుమాన్‌నగర్ వాసులు

కల్వకుర్తి, జనవరి 27 : ఐదేండ్ల పద వీ కాలన్ని పూర్తి చేసుకున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంను సోమవారం హనుమా న్ న‌గ‌ర్‌కు చెందిన పెద్దలు సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్‌ను కూడా శాలువాలతో సత్క రించారు. ఐదేండ్ల పాటు మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నిలిపారని అభినం దించారు.

సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

వీడియో ప్రదర్శనను పాల్గొన్న విద్యార్థులు

కల్వకుర్తి రూరల్, జనవరి 27 : విద్యార్థులు కొత్త కొత్త ప్రయోగాలపై సృజనాత్మక తను పెంపొందించుకోవాలని మార్చా ల జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం చిరంజీ వి విద్యార్థులకు సూచించారు. సోమవారం మండలంలోని మార్చాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో సిద్వత ఇంట ర్నేషనల్ ఫౌండేషన్, జిల్లా విద్యాశాఖ సంయుక్తా ధ్వర్యంలో క్లోస్ డ్ థియేటర్ సిస్టంతో జీవపరి ణామం ఏర్పడిన విధానం, డైనోసార్లు అంతరించడానికి కార ణాలు, గెలాక్సీ ఏర్పడే విధానం విద్యార్థులకు వీడియో ప్రదర్శనద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్‌రావు, నాయకులు వెంక టిరెడ్డి, ఉపాధ్యా యులు శ్రీనివాస్, జైపాల్, శ్యామలాదేవి, నర్సింహ, నారాయ ణ, ఆనంద్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆంజనేయస్వామి ఆలయంలో చోరీ..

పెంట్ల వెల్లి, జనవరి 27 : మండలకేంద్ర సమీపంలోని బసవయ్య తోటలో వెలి సి అభయాంజనేయస్వామి ఆలయంలో సోమవారం తెలవారు జాము గుర్తు తెలియ ని దుండ గులు చోరీ చేశారు. పూజారి లోకేశ్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నా యి.. ఆదివారం పూజా కార్యక్రమాలు ముగిం చుకొని తాళం వేసి ఇంటికి వెళ్లి తిరిగి సోమవారం ఆలయానికి వచ్చే చూడగా తాళం పగిలి పోయి, ఆలయ తలుపులు తెరుచుకొని ఉండడంతో లోపలికి వెళ్లి పరిశీలించగా స్వామివారికి చెందిన 10 తులాల వెండి ఆభరణాలతో పాటు, హుండీ చోరికి గురైనట్లు పూజారి పేర్కొన్నారు. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

సాంకేతికతను జోడించి బోధించాలి:డీఈవో

మాట్లాడుతున్న డీఈవో

కల్వకుర్తి రూరల్, జనవరి 27 : ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యా యులు సాంకేతికతను జోడించి విద్యార్థులకు పాఠాలు బోధించాలని డీఈవో రమేశ్‌కుమార్ ఉపాధ్యా యులకు సూచించారు. సోమవారం కల్వకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రాథమిక పాఠశాలల స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి ఆయన హాజరై మాట్లా డారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యా యులు పాఠశాలలకు సమయపాలన పాటిస్తూ అంకితభావంతో పనిచే యాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడా నికి విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తోందని ఉపాధ్యా యులు విద్యార్థుల అభ్యున్నతికి పాటుప డాలన్నారు. విద్యార్థులలో చతుర్విధ ప్రక్రియలు వచ్చేలా చూడాలన్నారు. విద్యార్థులకోసం ప్రభుత్వం రూపొందించిన అపార్ ఐడీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో శంకర్‌నాయక్, కాంప్లెక్స్ హెచ్‌ఎం ప్రసూన, ఉపాధ్యా యులు తదితరులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, K. Keshavulu S/o Kampilla Masaiah, aged 34 years, Occ: Business R/o H.No.4-77, Santha Bazar, Bijinepally Village & Mandal, Nagarkurnool Dist., **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, అభ్యంతరణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of dismantled residential house No.13-140/2, extent 200 Sq.yards, situated within the limits of Bijinepally Village & Mandal, Nagarkurnool Dist.
Bounded by: East: Open place of Jajala Sailu, **West:** 16 Ft. Road, **North:** 16 Ft. Road, **South:** Open place of Abbanamoni Chandraiah.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

భరోసాపై మోసం చేసిన ప్రభుత్వం

వంగూరు, జనవరి 27 : రైతులందరికీ ఈ నెల 26న రైతుభరోసా వారి ఖాతాలో జమ చేసాయని వాటిని అందించకుండా పచ్చి మోసం చేసిందని బీఆ ర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గణేశ్‌రావు, మార్కెట్ మాజీ వైస్‌చైర్మన్ రాజేందర్‌రెడ్డి సోమవారం ఓ ప్రక టనలో పేర్కొన్నారు. కేవలం మండ లానికి ఒక్క గ్రామాన్ని తీసుకుని వారికి మాత్రమే అందించి మిగిలిన రైతులకు మొండిచెయ్యి చూపించడం కాంగ్రెస్‌కే దక్కిందన్నారు. పైలట్ గ్రామానికి తీసుకున్నప్పుడు కొత్తం స్కీంలను ప్రమోట్ చేయాలే గానీ (ఆన్ గోయింగ్ స్కీం)న డుస్తున్న స్కీంలను సైతం వారికి మాత్రమే ఇచ్చి మిగిలిన రైతులను విస్మరించడం దారుణమన్నారు. రైతులు అప్పులు చేసి పంటలు సాగు చేశారని, రైతుభరో సాపై వారు ఎన్నో ఆశలు పెట్టుకుంటే వారికి నిరాశ మిగిలిందన్నారు. ఇప్పటికైనా రైతులందరికీ రైతుభరోసా విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- **కలెక్టర్ బదావత్ సంతోష్**

ప్రజావాణిలో వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌క ర్నూల్, జనవరి 27 : కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ద్వారా వస్తున్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి అదనపు కలెక్టర్ అమరేందర్‌తో కలిసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్నాయని, అధికారులు ఎప్పటికప్పుడు స్పందించి తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. బాధితుల నుంచి వచ్చిన 50 ఫిర్యాదులపై అధికారులు స్పందించి పరి ష్కారమార్గం చూపాలని కలెక్టర్ సూచించారు.

బాలలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు

అమ్రాబాద్‌లో మాట్లాడుతున్న చైల్డ్‌లేబర్ ఎస్సై ఇందిర

- **చైల్డ్‌లేబర్ ఎస్సై ఇందిర**

అమ్రాబాద్, జనవరి 27 : బాలకార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవని ఉమెన్ అండ్ చైల్డ్ లేబర్ ఎస్సై ఇందిర అన్నారు. సోమవారం మండలకేంద్రంలో బైక్ మెకానిక్ షాపులో పనిచేస్తున్న గునిశెట్టి వీరాంజ నేయులు, బంటి కార్మికులను గుర్తించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు, షాపు యజమానులకు పిల్లల చేత పనులు చేయంచకూడదన్నారు. బడికిపంపిం చి చదువులు చెప్పించాలని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రజిత ఆధ్వర్యంలో అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్నారులను ఎవ్వరూ పనిలో పెట్టుకున్నట్లయితే పూర్తి బాధ్యత యజమానులదే అని వారికి చదువు చెప్పించాలన్నారు. ప్రతివారం పిల్లల పురోగతి గురించి తెలియజేయాలన్నారు. ఇక మీదట బాలకార్మికులను పనిలో పెట్టుకుంటే వారిపై చట్ట పరమైన చర్య లు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో చైల్డ్‌లేబర్ సభ్యులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పనిలో పెట్టుకుంటే కేసులు

కల్వకుర్తి, జనవరి 27 : పిల్లలను పనిలో పెట్టుకుంటే కేసుల నమోదు చేస్తామని ఆపరేషన్ స్మైల్ ఎస్సై కృష్ణయ్య హెచ్చరించారు. సోమవారం రెవెన్యూ డివిజన్ పరి ధిలోని ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నిర్వ హిస్తున్న జాతరలో కొబ్బరికాయల దుకాణంలో పనిచేస్తున్న ము గ్గురు బాలకార్మికులకు విముక్తి కల్పించారు. యజమాని రమేశ్ 18 సంవత్సరాల లోపు మైనర్ బాలురతో కొబ్బరి కాయలు విక్రయిస్తుండగా ఆపరేషన్ స్మైల్ టీం తని ఖీల్లో ముగ్గురు బాల కార్మికులను గుర్తించింది. అనంతరం వారి కి నాగర్‌క ర్నూల్ చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరిచారు. వారికి కౌన్సిలింగ్ నిర్వహించి మంగళవారం తల్లిదండ్రులకు అప్పగిస్తామని ఎస్సై చెప్పారు. ఈ సందర్భంగా డీసీపీవో శ్రీశైలం మాట్లాడుతూ.. 14 ఏండ్లలోపు బాల బాలికలను పనిలో పెట్టుకుంటే సదరు యజమానులపై కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. కొబ్బరికాయల యజమాని రమేశ్‌పై లేబర్ యాక్టు కింద కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు లక్ష్మయ్య, ఆప రేషన్ స్మైల్ ఎస్సై కృష్ణయ్య, డీసీపీయూ యూనిట్ మధుబాబు, మల్లేశ్, చైల్డ్ లైన్ మల్లీ శ్వరీ, కల్వకుర్తి లేబర్ ఆఫీసర్, జూనియర్ అసిస్టెంట్ సప్త గిరి, మహిళా హెడ్‌కానిస్టేబుల్ పద్మావతి, కానిస్టేబుళ్లు రామకృష్ణ, యూనిస్, శ్రీనివా స్‌యాదవ్ పాల్గొన్నారు.

కల్వకుర్తిలో బాలకార్మికులతో అధికారులు

జాబ్‌మేళా విజయవంతం

జాబ్‌మేళా నిర్వహిస్తున్న వివిధ కంపెనీలు

నాగర్‌క ర్నూల్ రూరల్, జనవరి 27 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళా విజయవంతమైనట్లు ప్రిన్సిపాల్ అంజయ్య తెలిపారు. హైదరాబాద్ నుంచి నుంచి పలు కంపెనీలు హాజరై ఇంట ర్వ్యూలు నిర్వహించగా సుమారు 60, 70మంది అభ్యర్థులు వివిధ సెక్టార్లలో ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు వెల్లడించారు. జాబ్‌మేళాకు నాగర్‌క ర్నూల్ ప్రాంతంలోని నిరుద్యో గులు ముఖ్యంగా మహిళలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. మొత్తం 150 మంది అభ్యర్థులు ఈ మేళాలో పాల్గొన్నారు. ప్రత్యేకంగా ఈ జాబ్‌మేళా కేవలం మహి ళలకు మాత్రమే నిర్వహించడంతో మహి ళల విశేష స్పందన లభించింది. భవి ష్యత్తులో ఇంకా ఎక్కువ సంఖ్యలో ఉద్యోగ మేళాలను కళాశాలలో నిర్వహించేందుకు ప్రణా ళికలు సిద్ధం చేస్తున్నామని ప్రిన్సిపాల్ ఎం.అంజయ్య తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

చారకొండ, జనవరి 27 : మండలంలోని గోకారం గ్రామానికి చెందిన కిన్నెర ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం విషయం తెలుసుకున్న బీఆర్ఎస్‌నేత, వెల్దండ సింగిల్‌విండో చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు కుటుంబాన్ని పరామర్శించి రూ. 10వేలు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామకమిటీ అధ్యక్షుడు కొండల్, నాయకులు రవి, అల్లాజి, శ్రీను, రషీద్, సాయి, గోలి వెంకట్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకటేశ్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి తైబజార్ వేలం

బిజినేపల్లి, జనవరి 27 : మండల కేంద్రంలోని ఆనంద ని లయ లక్ష్మీ వెంక టేశ్వరస్వామి ఆలయానికి సంబంధించి పశువుల సంత, తైబజార్‌కు సోమవారం డీఎల్‌పీవో వరలక్ష్మి ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. ఏడాది కాలం పాటు తైబజార్ వసూలు చేసుకునేందుకు నిర్వహించిన వేలంలో మండల కేంద్రానికి చెందిన ఇండ్ల శ్రీనివాసులు అనే వ్యక్తి రూ.49 లక్షలకు దక్కించుకున్నాడు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీరా ములు, పంచాయతీ కార్యదర్శి మహేశ్, శ్రీశైలం, యశ్వంత్ ఉన్నారు.

నూతన అధ్యక్షుడికి సన్మానం

శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్..

వెల్దండ, జనవరి 27 : మండల కేంద్రానికి చెందిన నక్కెర కంటి శ్రీనివాసులు మండల రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూత నంగా ఎన్నికైన శ్రీనివాసులును మండల సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ సోమవారం శాలువాలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో కిష్టాలు, శివ, రాహుల్‌నాయక్, మల్లేశ్ ఉన్నారు.

నల్లమల్ల మట్టిబిడ్డను వరించిన పురస్కారం

నాగర్‌క ర్నూల్ రూరల్, జనవరి 27 : జిల్లాలోని మోడ్రన్ కాలేజీలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి లవకుమార్ మార్షల్‌ఆర్ట్స్‌లో అంతర్జాతీయ పుర స్కారం పొందారు. వివరాల ప్రకారం.. ఇటీవల హైదరా బాద్‌లో 10 దేశాల మధ్య నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో నల్లమల ముద్దుబిడ్డ లవకుమార్‌ను ఈ పుర స్కారం వరించిందని కళాశాల ప్రిన్సిపాల్ సురేఖారెడ్డి, చీఫ్ అడ్వయిజరీ హకీం మురళి, రాములు, కళాశాల బృందం తెలిపారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థి లవకుమార్‌ను అభినందిస్తూ రూ.5వేల నగదును, తర్వాత సంవత్సరానికి ఉచిత విద్యనందిస్తామని తెలిపారు. అధ్యాపక బృందం మాట్లాడుతూ.. తమ విద్యార్థి మున్ముందు మరెన్నో విజయాలు సాధిస్తూ జీవితంలో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం శేఖర్, కల్పన, నిరంజన్, హనుమం తునాయక్, రత్నమాల పాల్గొన్నారు.



లవకుమార్‌కు మెడల్ ప్రదానం చేస్తున్న కళాశాల చీఫ్ అడ్వయిజర్

పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

కల్వకుర్తిలో డీటీకి వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు

కల్వకుర్తి, జనవరి 27 : సీపీఎస్ స్థానంలో కేంద్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న యూపీఎస్ స్కీమ్‌ను అమలు చేయకుండా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం పీఆర్‌టీయూ టీఎస్ కల్వకుర్తి శాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ తాసీల్దార్‌కు వినతిపత్రం అంద జేశారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన మేరకు పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రియాజ్, జిల్లా అసో సియేట్ అధ్యక్షుడు మల్లేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు సుభాన్ పాల్గొన్నారు.

మెమోరండం అందజేత

వంగూరు, జనవరి 27 : పీఆర్‌టీయూ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మండలశాఖ ఆధ్వర్యంలో కేంద్రం తీసుకొచ్చిన యూపీఎ స్‌కు వ్యతిరేకంగా సోమవారం మండల కేంద్రంలో తాసీల్దార్ కార్యాలయంలో డీటీ వెంకటరమణకు మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. సీపీఎస్, యూపీఎ స్‌ను రద్దుచేసి ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ సీఎం రేవం త్‌రెడ్డి హామీమేరకు ఓపీఎస్‌ను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లయ్య, కార్యదర్శి ప్రశాంత్‌కుమార్, జిల్లా నేతలు ప్రమో ద్‌కుమార్, సైదులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, జనవరి 27 : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం తాసీల్దార్‌కు పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. భద్రత లేని ఈ సీపీఎస్ విధానాన్ని దేశవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యో గులు తీవ్రంగా వ్యతి రేకిస్తున్నారన్నారు.

తిమ్మాజిపేటలో తాసీల్దార్‌కు వినతిని ఇస్తున్న ఉపాధ్యాయులు

వంగూరులో డీటీ వెంకటరమణకు వినతిపత్రం అందజేస్తున్న పీఆర్‌టీయూ నేతలు

ఎస్సీ వర్గీకరణకు సహకరించాలి

కోడేరు, జనవరి 27 : ఎస్సీ వర్గీకర ణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి డాక్టర్ డప్పుస్వామి పేర్కొన్నారు. వచ్చే నెల 7న ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర రాజధానిలో నిర్వ హించనున్న వెయ్యిగొంతులు లక్ష డప్పులు అనే కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మండలకేంద్రంలో సోమవార రాత్రి వెయ్యి గొంతులు లక్షడప్పులు అనే కార్యక్రమంలో స్థానిక బస్టాండ్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణను అసెంబ్లీలో తీర్మాణం చేసు కోవచ్చని సుప్రీంకోర్టు సూచించినప్పటికీ పాలక ప్రభుత్వాలు తీర్మాణం చేయకుండా తాత్సారం చేస్తున్నాయని అన్నారు. అందుకే వచ్చే నెల 7న హైదరా బాద్‌లో వెయ్యి గొంతలు లక్ష డప్పులు అనే కార్యక్రమం ద్వారా ప్రభుత్వానికి వినిపించ టానికి మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి ప్రతి మాదిగబిడ్డ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు మిద్దె కృష్ణయ్య, డప్పు నర సింహ పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారిని కలిసిన మున్సిపల్ కమిషనర్

కల్వకుర్తి, జనవరి 27 : మున్సిపాలి టీ పాలకవర్గాల పద వీకాలం ముగిసిన క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. కల్వకుర్తి మున్సిపాలిటీకి ప్రత్యేక అధికారిగా నియమించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవసహాయాన్ని సోమవారం మున్సిపల్ కమిసనర్ మహమూ ద్‌షేక్ మర్యాద పూర్వకంగా కలిశారు.

ఆస్తిపన్ను వందశాతం వసూలు చేయాలి

కల్వకుర్తి మున్సిపాలిటీలో ఆస్తి పన్ను బకా యిలను 100 శాతం వసూలు చేయాలని మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ సిబ్బందికి సూచించారు. సోమవారం కల్వకుర్తి మున్సిపాలి టీలోని కమిషనర్ చాంబర్‌లో బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ.. ఆస్తిపన్ను, కుళా యిపన్ను, ఇతర పనులను వసూలు చేసేందుకు పద్ధతి ప్రకారం ముందుకు సాగాలని పిలు పునిచ్చారు. పనులు పూర్తి స్థాయిలో చేస్తేనే అభివృద్ధి ముందుకు సాగుతుందని, ఇదే విషయాన్ని పట్టణ వాసులకు వివరించాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారికి మొక్కను బహూకరిస్తున్న మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గణేశ్‌రావు

పెద్దకొత్తపల్లి, జనవరి 27 : ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గణేశ్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్ల సమా వేశంలో మాట్లా డారు. గ్రామస భల్లో సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేసిందన్నారు. అర్హులను కాకుండా కొంతమందిని ఎంపిక చేయడం తగదన్నారు. సంక్షేమ పథకాల్లో కోత పెట్టేందుకు ప్రభుత్వం నిబం ధనలను తీసుకొని వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నట్లు తెలిపారు.

కుటుంబానికి ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బిజినేపల్లి, జనవరి 27 : మండలంలోని గుడ్లనర్వలో సోమవారం అనారో గ్యంతో మృతి చెందిన ఖాజ కుటుం బాన్ని మాజీ సర్పంచ్ మల్లికార్జున్ పరామర్శించారు. తక్షణ సహాయం కింద రూ.5 వేలు కుటుంబ సభ్యులకు అంద జేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బాలల క్ష్మయ్య, అశోక్, కృష్ణ ఉన్నారు.

పాఠశాలకు బెంచీల వితరణ

నరేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఉప్పునుంతల, జనవరి 27 : మండలంలోని పెనిమిళ్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు సోమవారం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన కొత్త నరేందర్‌రెడ్డి రూ.లక్ష విలువ చేసే 60 టేబుల్స్, బెంచీలను వితరణ చేశారు. ఈ సందర్భంగా దాత నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని టేబుల్స్‌ను వితరణ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపా ధ్యా యులు నరేందర్ రెడ్డిని శాలువతో సన్మానించారు.

కార్యక్రమంలో హెచ్‌ఎం నర్సింహ, ఉపాధ్యాయులు కుమార్, అశోక్‌రెడ్డి, శివకుమార్, మహేశ్వరం, వెంకటయ్య, హరి తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

ఎంఈఎఫ్ నూతన కార్యవర్గం

నాగర్‌క ర్నూల్ రూరల్, జనవరి 27 : జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం రాష్ట్రకార్యదర్శి గాలి యాదయ్య సమ క్షంలో నిర్వ హించిన సమావేశంలో ఎంఈఎఫ్(మాదిగ ఎంప్లాయిస్ ఫెడ రేషన్) జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా దేవరపాద ప్రభాకర్(మూడవ సారి), సుద్దపాక వెంకటయ్య, కార్యనిర్వాహక అధ్యక్షుడు పోలే శ్రీనివాసులు, కోశా ధికారిగా ఆది సురేందర్, ఉపాధ్యక్షుడిగా నాగశేషు, శ్రీనివాసులు, భీముడు, పాండు, తిరుపతయ్య, మహిళా కార్యదర్శిగా భీమమ్మ, సంయుక్త కార్యదర్శులుగా మనో జ్‌కుమార్, చంద్రయ్య, అంజయ్య, స్వామి, సహాయ కార్యనిర్వాహకులుగా శ్రీనివాసులు, శివశంకర్, చంద్రశేఖర్, విజ య్‌కుమార్, కృష్ణ, రాములు, సురేశ్, లక్ష్మీప్ర సాద్, రాష్ట్ర కౌన్సిలర్లుగా డీవీ స్వామి, సుదర్శన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు

మాట్లాడుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌రెడ్డి

తాడూరు, జనవరి 27 : పాఠశాల అభివృద్ధికి సమిష్టికృషితోనే తోడ్పాటునందిస్తున్నామని జీహె చ్‌ఎం భాస్కర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఐతోల్ గ్రామంలో పెద్దల సహాయ సహకారాలతో ముందుకెళ్తున్నామని హెచ్‌ఎం తెలిపారు. సోమవారం పాఠశాల ఆవరణలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న వారందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పదిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు నగదు పుర స్కారాలు అంద జేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

వీసీల నియామకాలపై కేంద్రం పెత్తనాన్ని సీఎం ఎందుకు ప్రశ్నించలేరు..?



మాట్లాడుతన్న శేఖర్

కొల్లా పూర్ రూరల్, జనవరి 27 : రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయంలో కేంద్రపెత్తనాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని జిల్లా బీఆర్ఎస్ విద్యార్థి నాయకుడు శేఖర్ ప్రశ్నించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్రం విశ్వవిద్యాల యాలపై ఏ నిర్ణయం తీసుకున్నా సీఎం సమర్థిస్తున్నారని మండిపడ్డారు. యూనివర్సిటీల పైన గవర్నర్ పెత్తనం ఏమిటని అప్పటి సీఎం కేసీఆర్ అనేక రాష్ట్రాల ముఖ్యమంత్రులను కలిశారని గుర్తుచేశారు. వీటిపై ప్రొఫెసర్ కోదండరాం, హరగోపాల్, ఆకునూరి మురళి ఎందుకు మాట్లాడడం లేదు. యూజీసీ పై కేంద్రం నిర్ణయం పై రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ పార్ల మెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం పనిచే సిన మేధావులు నోరు విప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ విద్యార్థి నాయకులు జయరాం, స్వామి, మాసుమ్ బాబ, మహ్మద్ ,సోహేల్ శివ తదితరులు పాల్గొన్నారు.